# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 92 | వరంగల్ | శుక్రవారం, 19 డిసెంబర్ 2025 | పేజీలు : 03




# సమర్థవంతంగా స్థానిక ఎన్నికలు

- అద్భుతంగా నిర్వహించారని సీఎం ప్రశంస
- బిఆర్ఎస్ ప్రతి ఎన్నికల్లోనూ ఓటమిపాలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించిన అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్యకర్తలకు గెలిచిన కాంగ్రెస్ సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. మూడు విడతలుగా జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ అద్భుత విజయం సాధించిందన్నారు. ప్రజలు సంపూర్ణ విశ్వాసం ప్రభుత్వంపై ప్రకటించారని, కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆరెస్ గెలవలేదన్నారు. కేటీఆర్ ను తప్పించాలని హరీశ్ వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందన్నారు. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని సీఎం ఎద్దేవా చేశారు. రానా రోజుల్లో పార్టీకి తిరుగులేదన్నారు. ఇక సర్పంచులు అంకితభావంతో పనిచేసి పల్లెల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి పైసా పల్లె కోసమే ఖర్చు పెట్టాలన్నారు. గ్రామాలు అభివృద్ధి పరంగా బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని లేనిది, పోనిది ఇతర పార్టీల నాయకులు ఊహించుకోవడం మానుకోవాలన్నారు. విద్యార్థులు చనిపోవడం లేదు.. ఫుడ్ పాయిజన్ అవ్వడంలేదని, గత పదేళ్లలో జరిగింది రిపోర్టర్లు ఇప్పుడు చూపిస్తున్నారు.. అది మీ అమాయకత్వం రేవంత్ రెడ్డి వాపోయారు. మీడియా ఆది నుంచి సహకరిస్తున్నదని, రానున్న రోజుల్లోనూ సహకరించాలని కోరారు.



## సేవాలాల్ జయంతిని కేంద్రం ప్రకటించాలి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** శ్రీ హతీరామ్ బావాజీ మట్టానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు గిరిజన సంఘం నాయకులు బుధవారం ఢిల్లీలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, నగేష్ తో కలసి కేంద్ర మంత్రిని కోరారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలన్నారు. కేంద్ర స్వంస్కృత మంత్రి గజేందర్ శకావత్ ని లోకసభ భవనంలో వారు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆచార్య అజ్మీరా సీతారాం నాయక్ మాట్లాడుతూ.. ఈ విషయంలో ఎంపీలు చొరవ తీసుకోవాలన్నారు.

## ప్రజల సహకారంతోనే గెలుపు సాధ్యమైంది

- ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు
- పాలకుర్తి సర్పంచి కమ్మగాని విజయ నాగన్న గౌడ్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మాపై నమ్మకంతో పాలకుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పేరు ప్రకటించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి, పాలకుర్తి గ్రామ ప్రజలందరికి, బిఆర్ యస్ నాయకులకు సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విదంగా మా మీద నమ్మకం ఉంచి సర్పంచ్ గా గెలిపించిన పాలకుర్తి గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలతో పాటు ఎన్నికల్లో అండగా నిలిచిన వివిధ వర్గాల నాయకులకు, యువతి యువకులకు మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలన్నారు. మీ ప్రేమ, అనురాగం, ఆప్యాయత ఆదరాభిమానంతో అమూల్యమైన సమయాన్ని కేటాయించి విలువైన ఓటును నాకు కేటాయించి.. మా గుర్తు పై ఓటు వేసి గెలుపుకు కృషి చేశారన్నారు. ఎల్లప్పుడూ అనునిత్యం ఇలాగే కొనసాగాలని, గ్రామ అభివృద్ధి కోసం కంకణబద్ధుడై ఉంటానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని విజయ నాగన్న బుధవారం మీడియాకు తెలిపారు.





2 లో


## క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

# తెలంగాణలో పల్లెపోరు ముగిసింది




**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు బుధవారంతో తెరపడింది. శాసనసభ ఎన్నికల ఊపును కొనసాగిస్తూ.. అధికార కాంగ్రెస్ పార్టీ పల్లెల్లోనూ ఘనవిజయాన్ని సాధించి జయకేతనం ఎగురవేసింది. మూడు విడతల ఫలితాలను పరిశీలిస్తే.. కాంగ్రెస్ పార్టీ సుమారు 56 శాతం స్థానాలను కైవసం చేసుకుని తన తిరుగులేని ఆధిక్యాన్ని చాటుకుంది. తొలి, రెండో దశ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ.. మూడో విడతలోనూ అదే జోరును ప్రదర్శించింది. మూడో విడతలో 4,159 స్థానాలకు గాను 2,286 చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ 1,142 స్థానాలతో సరిపెట్టుకోగా.. బీజేపీ 242 స్థానాల్లో, సీపీఐ 24, సీపీఎం 7, ఇతరులు 479 స్థానాల్లో గెలుపొందారు. రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాల్లో ఎన్నికలు జరగగా.. ఒక్క సిద్దిపేట జిల్లా మినహా మిగిలిన 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు గాను.. తుది లెక్కల ప్రకారం కాంగ్రెస్ 7,010 స్థానాల్లో గెలిచి అగ్రస్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ మద్దతుదారులు మొత్తం 3,502 స్థానాలను గెలుచుకోగా, బీజేపీ 688 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ వంటి కీలక జిల్లాల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా దూసుకెళ్లింది. స్థానిక నాయకత్వం, ప్రభుత్వ పథకాల ప్రభావం ఈ ఫలితాల్లో స్పష్టంగా కనిపించింది. ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడో విడతలో అత్యధికంగా 85.77 శాతం పోలింగ్ నమోదైంది. మూడు విడతలు కలిపి రాష్ట్ర సగటు పోలింగ్ 85.30 శాతంగా నమోదైంది. జిల్లాల వారీగా చూస్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా 92.56 శాతంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవగా.. నిజామాబాద్ జిల్లా 76.45 శాతంతో అత్యల్ప పోలింగ్‌ను నమోదు చేసింది. మహిళా ఓటర్లు ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. మూడో విడతలో ఓటు వేసిన 43.37 లక్షల మందిలో మహిళల సంఖ్య 22.15 లక్షలుగా ఉంది. ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిలు వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించారు. కొన్ని చెదురుమదురు సంఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రభుత్వం తొలుత ఈ నెల 20న నిర్వహించాలని భావించినప్పటికీ.. ముహూర్తాల కారణంతో దానిని ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 25న ప్రారంభమైన ఈ సుదీర్ఘ ప్రజాస్వామ్య ప్రక్రియ విజయవంతంగా ముగియడంతో పల్లెల్లో కొత్త పాలన ఆరంభం కానుంది.




## క్రీడలతో శారీరక, మానసిక

# దృఢత్వం పెంపు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (TGSWREIS), హైదరాబాద్ ఆధ్వర్యంలో జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం 11వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రారంభించగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ^





# సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**పాలకుర్తి వాణి, నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయంలో దాతల సహకారంతో అద్భుతమైన అభివృద్ధి చేశారని అంతర్గత రోడ్లకు 30 లక్షల రూపాయలు సీడిఎఫ్ నిధుల నుండి ఇస్తున్నట్లు తెలియజేశారు అంతేకాకుండా అయ్యప్పస్వామి దేవాలయానికి సింహద్వారం సొంత ఖర్చులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు



## దేవతలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన

# వ్యక్తిపై చర్యలు తీసుకోండి

**పాలకుర్తి వాణి, జనగామ :** ఇటీవల ఆన్‌లైన్‌లో క్లబ్ హౌస్ అనే ఆప్ బ్రాడ్కాస్ట్ లో రాపర్ మనోజ్ అనే వ్యక్తి తరచూ హిందూ దేవతలు, అయ్యప్ప, దుర్గామాత, గణపతి వంటి దేవుళ్లను కించపరుస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆ వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా విశ్వహిందూ పరిషత్ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం సీఐ సత్యనారాయణ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. అందుకు సీఐ స్పందిస్తూ చట్టరీత్యా తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ హిందూ దేవతలను కించపరచేలా అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా గుణపాఠంగా నిలవాలని కోరారు. హిందువుల జోలికి వచ్చిన, దేవతలను కించపరిచే ప్రయత్నం చేసినా విశ్వహిందూ పరిషత్ ఉపేక్షించదని అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చు బాలనారాయణ, సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, భజరంగ్ దల్ కోకన్వీనర్ సాయితేజ, భార్గవ తదితరులు పాల్గొన్నారు.



## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన

# సెంట్రల్ రైల్వే సీనియర్ కమిషనర్

**పాలకుర్తి వాణి, ములుగు :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని గురువారం సెంట్రల్ రైల్వే సీనియర్ కమిషనర్ (ఆర్‌పీఎఫ్) సిహెచ్. చిత్రేష్ జోషి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్‌లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాలను బహూకరించారు. ఆలయ చరిత్ర, శిల్పకళా వైభవం మరియు నిర్మాణ ప్రత్యేకతల గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ కమిషనర్‌కు వివరించారు. తదుపరి రామప్ప చెరువును సందర్శించిన సిహెచ్. చిత్రేష్ జోషి అక్కడ బోటింగ్‌ను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చల్ల రాజు, టూరిస్ట్ పోలీసులు, పోలీస్ పురావస్తు విభాగం, దేవాదాయ మరియు టూరిజం శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతోనే ఎన్నికలు ప్రశాంతం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**పాలకుర్తి వాణి, హనుమకొండ:** అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీపీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత వరంగల్ పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి.. శుభాకాంక్షలు తెలియజేసారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డీసీపీ నుంచి మొదలుకొని హోంగార్డ్ స్థాయి వరకు అందరూ ఎన్నికలు ప్రకటన తేదినాటి నుండి ప్రణాళిక ప్రకారం పనిచేయడంతో పాటు పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జరిగాయన్నారు. బందోబస్త్ నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకంగా నిలిచిన పోలీస్ కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బందిని అభినందనలు తెలియజేసారు.



## అద్భుతంగా ఎన్నికల విధులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** ఎన్నికల విధులు నిర్వహించిన నర్సింహ్మా మూర్తి, శేషగిరిరావు, డి.సూర్య ప్రదేశ్ M. శ్రీనివాసు, P వెంకట నర్సయ్య, ch రమేష్ R. క్రాంతి కుమార్ K. ఏకాద్రంను ఎంపీడీవో వేదవతి అభినందించారు. తమ వృత్తిధర్మాన్ని నిర్వర్తిస్తూనే ఎన్నిక విధులు నిర్విరామంగా, సమర్థవంతంగా నిర్వర్తించడానికి కృషి చేశారని కొనియాడారు. ఎన్నికల చివర దశ అయిన 16,17 రోజులలో వారు చూపిన అంకిత భావం, సమర్థత వెలకట్టలేనిదని, ఎన్నికల విధులలో పాల్గోన్న ఏ ఒక్కరికి అసౌకర్యం కలగకుండా వారికి కేటాయియిన విధులను TOTS అర్ధరాత్రి వరకు సమర్థవంతంగా నిర్వర్తించారని వారిని వేదవతి అభినందించారు . TOTs Team కి పాలకుర్తి MEO P. నర్సయ్య సారధ్యం వహించి ముందుకు నడిపించారు.

## ఉప సర్పంచిగా భూక్య కిషన్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండలంలోని దుబ్బ తండా (ఎస్పీ) ఉపసర్పంచ్ గా ఏకగ్రీవ వార్డు సభ్యులు భూక్య కిషన్ నాయక్ తండా ఉపసర్పంచ్ గా నియమితులయ్యారు. సహచర అవార్డు సభ్యులు, సర్పంచ్ హపావత్ మంజుల నరేష్ అభినందనలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన గ్రామస్తులకు, పాలకవర్గ సభ్యులకు, ప్రజలకు కిషన్ కృతజ్ఞతలు తెలిపారు.

## యాప్‌తో యూరియా బుకింగ్

**పాలకుర్తి వాణి, జనగామ :** యాప్ తో యూరియాని బుక్ చేయడం రైతులకు యూరియా సాఫీగా.. సమర్థవంతంగా అందుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.





## సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రురు బ్లాక్ తొర్రురు, పెద్దవంగర, రాయపర్తి మండలాలలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్ లను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని,ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ,గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శిక్షణ, బోధనా విధానాలపై సమీక్ష



**పాలకుర్తి వాణి, జనగామ:** జిల్లాలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పెంబర్తి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన AIF సైన్స్ ల్యాబ్ ను, లింగాల ఘనపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంను పరిశీలించారు. ల్యాబ్‌లో ఉన్న పరికరాలు, విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అందుతున్న శిక్షణ, బోధనా విధానాలు, ల్యాబ్ వినియోగంపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా ల్యాబ్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. లింగాల ఘనపూర్ గాంధీ విద్యాలయాన్ని సందర్శించి, పాఠశాల భవనాలు, తరగతి గదులు, హాస్టల్ వసతులు, శానిటేషన్ సదుపాయాలు, తాగునీటి ఏర్పాట్లు, వంటశాల, భద్రతా చర్యలు, విద్యార్థుల వసతి సౌకర్యాలపై విపులంగా సమీక్షించారు. అవసరమైన మరమ్మత్తులు, మెరుగుదల పనులను గుర్తించి, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశీలనలో GCDO, AMO, సోషల్ వెల్ఫేర్ శాఖ DE & AE, MEO, HM, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## రసాయన రహిత సాగుపై అవగాహన సదస్సు



**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ అభ్యసించిన కృషి సఖీలకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం గురువారం కలెక్టరెట్ లోని వీసీ హల్ లో ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని కృషి సఖీలను అభినందించారు. రసాయన రహిత సాగు పై రైతులు డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341